APTEL/25/A0818

# ఇది కద నిజం

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక :45 గుంటూరు ఎడిటర్: నాగేశ్వరరావు తేది 17-7-2025 గురువారం పేజీలు : 8 వెల 2/-

## కేంద్ర కేబినెట్ భేటీ..

## పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, జులై 16(ఇదికద నిజం): ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం – 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది. %దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. అందులో భాగంగా ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు. పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడంతోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది. అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఇక ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## ఎపిని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతున్నాం..

## కేంద్ర పరంగా చేయూత ఇవ్వండి చంద్రబాబు




న్యూ ఢిల్లీ జులై 16(ఇదికద నిజం): ఖేలో ఇండియా నిధులివ్వాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో పర్యటనలో ఉన్న చంద్రబాబు నేడు కేంద్ర మంత్రి మాండవీయను చంద్రబాబు కలిశారు. ఏపీలో స్టేడియంల నిర్మాణం, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి రూ. 341 కోట్లు కేటాయింపుల అంశంపై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. ఎపిలో క్రీడల అభివృద్ధికి కేంద్ర పరంగా తగిన సహాయం చేయాలని కోరారు.. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటుకు అవకాశం ఉ ందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు అవకాశాలున్నాయని వివరించారు, నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## జలవివాదాలపై నిపుణులతో కమిటీ

## మంత్రి నిమ్మల నాయుడు



న్యూఢిల్లీ,జులై 16(ఇదికద నిజం): తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నిర్ణయించారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ లతో నేడు సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు న్యూఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు.

## టిడ్కో ఇళ్లకు స్థల సేకరణ

## అధికారులను ఆదేశించిన నారా లోకేష్..



మంగళగిరిజులై 16(ఇదికద నిజం): గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు మంత్రి నారా లోకేష్ మంగళగిరి (నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఈ రోజు ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగిన జగన్:

## వర్ల రామయ్య



అమరావతి,జులై 16(ఇదికద నిజం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరోసారి విరుచుకు పడ్డారు. మద్యం కుంభకోణం కేసులో సిట్ దెబ్బకు జగన్ అవినీతి ముఠా అబ్బా అంటుందన్నారు. ఈ కేసులో సిట్ తన విచారణను ముమ్మరం చేయడంతో వైఎస్ జగన్ డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగాడన్నారు. బుధవారం రాజధాని అమరావతిలో వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. మద్యం కుంభకోణంలో అనుమానితులు ఎంతటివారైనా.. వారి పాస్‌పోర్ట్‌లను వెంటనే సీజ్ చేయాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. లేకుంటే వారు విదేశాలకు పారిపోతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత వైసీపీ పాలనలో మద్యం విక్రయాల్లో రూ. 3, 500 కోట్లకుపైగా నగదు కొట్టేసి దూబాయికి తరలించారని సిట్ దర్యాప్తులో తెలుస్తోందన్నారు. కేంద్రం సహకారంతో దుబాయ్‌లో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి ఈ అవినీతి దోషులను పట్టుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

## సీఎంల భేటీ వేళ..

## సీమపై విషం చిమ్మిన జగన్

అమరావతి,జులై 16(ఇదికద నిజం) రాయలసీమపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి విషం చిమ్మారు. న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతున్న సమయంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం జాతీయ మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం చేయడం సరికాదని అభిప్రాయ పడ్డారు. మిగుల జలాలపై స్పష్టత లేకుండా ఈ లింక్ ప్రాజెక్ట్‌ను ఎలా నిర్మిస్తారంటూ ఏపీ ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. కేంద్ర మంత్రితో ఇరు రాష్ట్రాల



సీఎంలు సమావేశమైన వేళ.. వైఎస్ జగన్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతోన్నాయి. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ వాదనలకు బలం చేకూర్చేలా వైఎస్ జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని అభిప్రాయం వ్యక్తమవుతుంది. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం – బనకచర్ల అవసరమని ఏపీ ప్రభుత్వ ఇప్పటికే వాదిస్తున్న సంగతి తెలిసిందే.

## రప్పా రప్పా అంటూ జగన్‌పై

## హోంమంత్రి అనిత ఫైర్

ఆంధ్రప్రదేశ్,జులై 16(ఇదికద నిజం): ఈరోజు పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో ఈరోజు హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పాయకరావుపేటలో చేనేత సహకార సంఘాన్ని పరిశీలించిన మంత్రి.. మీడియాతో మాట్లాడారు. జమదాని చీర్లకు గుర్తింపు తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు . చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత



ఇస్తుందని అన్నారు. పాయకరావుపేట పట్టణంలో జమాదాని చీరలు నేయడం శుభపరిణామని.. చేనత కార్మికులకు చేయూతను ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను సంభందించిన మంత్రి దృష్టికి తీసుకొని వెళతామన్నారు. వైసీపీ అధినేత, మాజీ జగన్‌పై అనిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని అన్నారు.